క్లుప్తంగా

పోలీసుల సేవలు అభినందనీయం

– ఎస్పీ అశోక్‌కుమార్



ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్

కడప అర్బన్: పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్.పి. ఈ.జి. అశోక్ కుమార్ పేర్కొన్నారు. సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జూన్ నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి. బి.రమణయ్య, ఆర్.ఐ లు శ్రీశైల రెడ్డి, శివరాముడు, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఐఏఎస్ సాధించిన ఎర్రగుంట్ల ఏఎస్ఐ కొండారెడ్డి తనయుడు స్ఫూర్తిదాయకం

ఎర్రగుంట్ల ఏఎస్ఐగా పదవీ విరమణ పొందుతున్న కొండారెడ్డి తనయుడు కేరళ క్యాడర్ ఐఏఎస్ అధికారి గా ఎంపికై ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటేషన్ పై విధులు నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. తండ్రి పదవీ విరమణ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ ఎన్. తేజ్ లోహిత్ రెడ్డిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

పదవీ విరమణ పొందిన సిబ్బంది వివరాలు:

- పి. నారాయణ, ఎస్.ఐ, సి.సి.ఎస్, కడప,
- ఎం. అరుణాచలం, ఏఎస్ఐ, కడప ట్రాఫిక్,
- కె. మరియన్న, ఎస్.ఐ, డి.టి.సి. కడప
- టి. తులసిరామ్, సూపరింటెండెంట్, డి.పి.ఓ, కడప.
- ఎం. శ్రీనివాసులు, ఏఎస్ఐ, ప్రొద్దుటూరు 2 టౌన్
- ఎన్. కొండారెడ్డి, ఏఎస్ఐ, ఎర్రగుంట్ల పి.ఎస్
- ఎస్.కె. జాఫర్ హుస్సేన్, ప్రొద్దుటూరు రూరల్
- ఎం.కె రెడ్డి, ఏఎస్ఐ, ప్రొద్దుటూరు ట్రాఫిక్

కవ్వింపు చర్యలు!

- పోట్లదుర్తిలో హైటెన్షన్
- మద్యంషాపు వద్ద స్వల్ప వాదులాట
- రెచ్చగొట్టే దాడికి పాల్పడిన సురేష్‌నాయుడు వర్గీయులు
- ఆపై పోట్లదుర్తిలో ఉద్రిక్తత.. పరస్పర రాళ్లదాడులు
- సకాలంలో స్పందించిన పోలీసు బలగాలు

సాక్షి ప్రతినిధి, కడప : అధికార బెత్తం పట్టుకొని ఓ సామాజిక వర్గాన్ని అక్కడ అణగదొక్కారు. వారందర్నీ ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తిస్తూ తాము చెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరించారు. ఇటీవల గ్రామ దేవత పెద్దమ్మ ఆలయం ప్రాంగణం మొత్తానికి ప్రహరీ నిర్మించాలని వారు పట్టుబట్టారు. చేస్తున్న తప్పును తప్పు అన్నందుకు వివక్ష మరింత అధికమైంది. ఆపై అధికార మదం తోడైంది. ఫలితంగా వెంటవెంటనే కవ్వింపు చర్యలు తెరపైకి వస్తున్నాయి. క్రమం తప్పకుండా వాదులాటలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఆదివారం అర్ధరాత్రి పోట్లదుర్తిలో పరస్పర రాళ్లదాడులు తెరపైకి వచ్చాయి. పోలీసులు సకాలంలో స్పందించడంతో కాస్తా ఉపశమనం దక్కినా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

ఎర్రగుంట్ల మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో హైటెన్షన్ నెలకొంది. తాగుబోతుల మధ్య నెలకొన్న స్వల్ప వాదులాట చిలికి చిలికి గాలివాన లాగా మారి రెండు సామాజిక వర్గాల మధ్య పెద్ద వివాదంగా మారింది. పరస్పరం రాళ్ల దాడులు చేసుకునే వరకూ వెళ్లింది. వైన్ షాపులో మద్యం సేవిస్తున్న ఇరువురు ఆ తర్వాత ఖాళీ బాటిల్‌ను వెనుకకు వేశారు. ఆ వైపు ఉంటూ మద్యం సేవిస్తున్న మరో ముగ్గురు బాటిల్ మా వైపు ఎందుకు వేశారంటూ గొడవ పడ్డారు. చూడకుండా చేసిన పొరపాటును సీరియస్‌గా తీసుకోవద్దని అక్కడి వారు సర్ది చెప్పారు. అంతటితో వదిలేసి ఉంటే సరిపోయేది. ఊర్లో మీ కథ పెద్దదైంది. మీకు దిక్కున్నచోట చెప్పుకోండంటూ పరుష పదజాలంతో దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు మొదలయ్యాయి.

సురేష్‌నాయుడుపై తిరుగుబాటు..

వైన్ షాపులో చోటుచేసుకున్న వివాదం పోట్లదుర్తి గ్రామంలో సీఎం సురేష్‌నాయుడు ఇంటిపై తిరుగుబాటుగా మారింది. ఎంతకాలం మీ దౌర్జన్యాలను భరించాలంటూ మరో సామాజిక వర్గం ఆదివారం అర్ధరాత్రి తర్వాత సురేష్‌నాయుడు ఇంటిపై రాళ్ల దాడులు చేశారు. ఈ క్రమంలో పరస్పర రాళ్ల దాడులు తెరపైకి వచ్చాయి. సుమారు గంట పాటు సురేష్‌నాయుడు ఇంటి సమీపంలో రాళ్ల దాడులు



పోట్లదుర్తిలో ఆదివారం అర్ధరాత్రి తిష్టవేసిన పోలీసులు

చోటుచేసుకున్నాయి. గ్రామస్థుల సమాచారం మేరకు ఎర్రగుంట్ల పోలీసులు సకాలంలో గ్రామానికి చేరుకొని ఉద్రిక్తతలను శాంతింపజేశారు. ఇరువర్గాలతో సంప్రదింపులు జరిపి తాత్కాలిక ఉపశమనం కల్పించారు. కవ్వింపు చర్యల కారణంగా ఉత్పన్నమైన ఘర్షణ రెండు సామాజిక వర్గాలకు అంటుకుంది. దీనికి కారణం.. తమకు అడ్డు లేదు అనుకున్న సందర్భంలో పెద్దమ్మ దేవాలయం ప్రాంగణానికి మొత్తం ప్రహరీ నిర్మించాలని కొందరు పట్టుబట్టడమే. వెరసి ఇలాంటి వివాదాలు తరచూ తెరపైకి వస్తున్నాయని పలువురు వివరిస్తున్నారు. అధికారులు వారి విధులను పైరవీలకు తలొగ్గకుండా నిబద్ధతతో నిర్వర్తిస్తే ఇలాంటివి ఉత్పన్నం అయ్యే అవకాశం లేదు. ప్రశాంత వాతావరణం ఉన్న గ్రామాల్లో సమస్యలకు మూల కారకులుగా అధికారులు మారుతుండటం గమనార్హం. పోట్లదుర్తిలో పోలీసు పికెట్ కొనసాగుతున్నా వ్యవహారం నివురు గప్పిన నిప్పులా ఉందని పరిశీలకులు చెబుతున్నారు. ఇప్పటికైనా నిక్కచ్చిగా వ్యవహరించి కవ్వింపు చర్యలకు ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

శివారెడ్డి ఆకస్మిక మరణం పౌర సమాజానికి తీరని లోటు



శివారెడ్డి (ఫైల్)

కడప వైఎస్సార్ సర్కిల్ : నిరంతరం శ్రమజీవుల పక్షాన, అంతరాలు లేని సమాజం కోసం పరితపించిన, కపటం లేని ప్రముఖ సామాజిక కార్యకర్త, సీహెచ్‌ఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు పుత్తా శివారెడ్డి(65) ఆకస్మిక మరణం పౌర సమాజానికి తీరని లోటని పలువురు రాజకీయ, సామాజిక, అభ్యుదయ, స్వచ్ఛంద సంస్థల నేతలు పేర్కొన్నారు. సోమవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన శివారెడ్డి భౌతికకాయానికి నగరంలోని బాలాజీ నగర్‌లోని ఆయన నివాసంలో సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు చంద్ర, చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం శక్తికి మించి శివారెడ్డి పని చేశారన్నారు. సమాచారం పొందడం ప్రజల హక్కు అని రహస్యాలు లేని పరిపాలన కోసం సమాచార హక్కు చట్ట రక్షణకు కృషి చేశారన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజాతంత్ర ఉద్యమాలలో భాగస్వామ్యం అయ్యేవారన్నారు. ఎన్నికల్లో అక్రమాలు అరికట్టేందుకు ఎన్నికల నిఘా వేదికలో సభ్యులుగా తమ వంతు పాత్ర నిర్వహించేవారన్నారు. రిమ్స్‌లో శివారెడ్డి మరణించిన కొద్ది



సామాజిక కార్యకర్త శివారెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న పలు సంఘాల నేతలు

సమయంలోనే వారి కుటుంబ సభ్యులు ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ కు నేత్రదానం చేశారు. శివారెడ్డి భౌతికకాయాన్ని మంగళవారం ఉదయం రిమ్స్ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం దేహ దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకారం తెలిపారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నగర కార్యదర్శి యస్ వెంకట శివ, హేతువాద సంఘం నాయకులు సిఆర్వీ ప్రసాద్, నాగార్జున రెడ్డి, విరసం వరలక్ష్మి, శ్రీనివాసుల రెడ్డి, ప్రజానాట్యమండలి, నాస్తిక సంఘం నేత పల్లవోలు రమణ, లోక్‌సత్తా శ్రీకృష్ణ, ఆప్ నేత డాక్టర్ శ్రీనివాసులు, రాయలసీమ ఎస్సీ ,ఎస్టీ మానవ హక్కుల వేదిక నాయకులు జేవీ రమణ, రిటైర్డ్ అధికారులు గోపాల్, ఫణిరాజు ఉన్నారు.

ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

జిల్లా ఎస్పీ ఈ.జి. అశోక్ కుమార్

కడప అర్బన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చిన ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఈ.జి. అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ బాలస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్

కమిషనర్... కాకమ్మ కథలు

- మేయర్ ఇచ్చిన నోటీసుకు వచ్చి అబద్ధాలతో వివరణ
- కోరం లేక సమావేశాన్ని వాయిదా వేసినట్లు వెల్లడి
- అసలు వాయిదా వేసే అధికారం కమిషనర్‌కు ఉందా అని కార్పొరేటర్ల ప్రశ్న
- కోరం లేని విషయం తెలిసి సాయంత్రం 5 గంటల వరకూ ఎందుకున్నట్లో...

సాక్షి టాస్క్‌ఫోర్స్: కడప కమిషనర్ మనోజ్‌రెడ్డి కట్టు కథలు...కాకమ్మ కబుర్లతో అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జూన్ 20వ తేది నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అధికారులెవ్వరూ హాజరు కాకుండా జీహెచ్‌ఎంసీ యాక్టును ఉల్లంఘించడమే గాక, తన హక్కులకు భంగం కలిగించారని జూన్ 21వ తేది కమిషనర్ మనోజ్‌రెడ్డి, అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, సెక్రటరీ రాజశేఖర్, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, సిటీప్లానర్ వెంకట రమణ, ఆర్ఓ కన్నయ్యలకు మేయర్ సురేష్ బాబు నోటీసులు జారీ చేశారు. దీనిపై కమిషనర్ జూన్ 30వ తేది సాయంత్రం వివరణ ఇస్తూ అబద్ధాలను అందులో పొందుపరిచారని పలువురు పేర్కొంటున్నారు.

– జీహెచ్‌ఎంసీ యాక్టు 88 హెచ్ ప్రకారం సమావేశానికి ఏడు రోజుల ముందు నోటీసు ఇవ్వాలని... ఇక్కడ అలా జరగలేదని కమిషనర్ చెప్పారు. వాస్తవానికి 8 రోజుల ముందే ఇచ్చిన ఎజెండాలో కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులే ప్రకటించారు. జూన్ 9వ తేది కౌన్సిల్ హాలును తెరవాలని మేయర్ స్వయంగా కమిషనర్‌కు లేఖ రాశారు. 16వ తేది జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసి సమావేశం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, కౌన్సిల్ హాలు తెరిచేలా ఆదేశాలు ఇవ్వాలని వినతిపత్రాలు సమర్పించారు. కానీ కమిషనర్ వాటన్నింటినీ తేలిగ్గా కొట్టిపడేసినట్లు తెలుస్తోంది. 20వ తేది సర్వసభ్య సమావేశం ఉన్నప్పటికీ 19వ తేది సాయంత్రానికి కూడా హాలును తెరవలేదు. రాత్రి 11 గంటలకు తెరిచి ఆగమేఘాలపై శుభ్రం చేయించినట్లు తెలుస్తోంది. కౌన్సిల్ హాలు ఎలాగూ తెరవలేదు కాబట్టి కోర్టు ఆదేశాల మేరకు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించాలని మేయర్, కార్పొరేటర్లు నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు 20న ఉదయం 10.30 గంటలకు కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించదలిచాము....అధికారులందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మేయర్, కార్పొరేటర్లు లేఖ ద్వారా, వాట్సాప్ సందేశాల ద్వారా కమిషనర్‌కు సమాచారం అందించారు. దానికి కమిషనర్ స్పందించిన పాపాన పోలేదని చెబుతున్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘించిన కమిషనర్

మేయర్ అంటే నగర ప్రథమ పౌరుడు...అది కేబినెట్ ర్యాంకు పదవి. ప్రోటోకాల్ ప్రకారం నగరపాలక కమిషనరే స్వయంగా వచ్చి మేయర్‌ను సమావేశానికి ఆహ్వానించాలి. గతంలో జరిగిన అన్ని సమావేశాల్లోనూ ఇదే సాంప్రదాయం కొనసాగింది. ఐఏఎస్ అధికారి ప్రవీణ్‌చంద్ కమిషనర్‌గా ఉన్నప్పుడు కూడా ఆయనే స్వయంగా వచ్చి మేయర్‌ను ఆహ్వానించేవారు. జూన్ 20వ తేదిన మాత్రం మేయర్‌ను ఆహ్వానించడానికి కమిషనర్ మనోజ్‌రెడ్డి కావాలనే రాలేదని తెలిసింది. ఇక్కడ ఆయన సాంప్రదాయాన్నే కాదు చట్టాన్ని కూడా ఉల్లంఘించారని చెబుతున్నారు. 20వ తేది 12 గంటల వరకూ కోర్టు కాన్ఫరెన్స్‌లో ఉన్నానని సెక్రటరీ రాజశేఖర్ ద్వారా చెప్పించారు. కోర్టు కాన్ఫరెన్స్ అయిపోయిన తర్వాత కూడా ఆయన మేయర్ ఛాంబర్ వైపు కన్నెత్తి కూడా చూడకుండా నేరుగా మూడో అంతస్తులో ఉన్న కౌన్సిల్ హాలులోకి వెళ్లి కూర్చొన్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, సెక్రటరీ రాజశేఖర్‌లు వచ్చి కౌన్సిల్ హాలులో ఏర్పాట్లు చేశామని మేయర్‌ను ఆహ్వానించగా ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కార్పొరేషన్‌కు సుప్రీం ఎవరు...కమిషనర్ చెప్పినట్లు నేను వినాలా...నేను చెప్పినట్లు కమిషనర్ వినాలా చెప్పాలని నిలదీస్తూ కోర్టు ఆదేశాల మేరకు కాన్ఫరెన్స్ హాలులో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నాం... అధికారులంతా హాజరు కండి...హాలు తాళాలు తెరవాలని కోరారు. కానీ అధికారులెవ్వరూ మేయర్ ఆదేశాలను లెక్కచేయలేదు. కాన్ఫరెన్స్ హాలు తాళాలు తెరవలేదు. దీంతో మేయర్, 38 మంది కార్పొరేటర్లు కాన్ఫరెన్స్ హాలు ఎదుట సమావేశమై ఎజెండాలోని 29 అంశాలపై తీర్మాణం ఆమోదించారు.

సభ్యుల హక్కులకు భంగం

అలాగే అధికారులు నిర్ణయించిన ప్రదేశంలో సమావేశం జరగలేదని, మున్సిపల్ సెక్రటరీ చేత రికార్డు చేయబడలేదని, అధికారిక పుస్తకంలో మినిట్స్ రాయలేదని, న్యాయపరంగా అది చెల్లదని కమిషనర్ తన వివరణలో పేర్కొన్నారు. కానీ జీహెచ్‌ఎంసీ యాక్టు ప్రకారం సమావేశపు తేదిని, వేదికను ఎవరు నిర్ణయించాలో కమిషనర్ చెప్పాలని కార్పొరేటర్లు ప్రశ్నిస్తున్నారు. ఉదయం 11 గంటలకు సమావేశం అని ప్రకటించారు. కోరం లేకపోతే గంట వేచి చూసి వాయిదా వేయాలి...అసలు కోరం లేదని వాయిదా వేసే అధికారం అధికారులకు ఉందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నా యి. కాన్ఫరెన్స్ హాలు ఎదుట తాము 12.30 గంటలకు సమావేశం నిర్వహించి అధికారులెవ్వరూ సమావేశానికి రాకపోవడంతో 38 మంది కార్పొరేటర్లమంతా సంతకాలు చేసి, తామే ఎజెండా చదివి, మినిట్స్ రాసి తీర్మాణాలు చేశామని చెబుతున్నారు. సెక్రటరీనిగానీ, ఇతర అధికారులనుగానీ సమావేశానికి రాకుండా చేసి కమిషనర్ తమ హక్కులకు భంగం కలిగించారని, ఇప్పుడు ఆ సమావేశం అధి కారుల చేత రికార్డు చేయబడలేదని కమిషనరే చెప్ప డం సరికాదని వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

మేయర్ ఛాంబర్‌కు నోటీసులంటించి...

కోర్టు ఆదేశాల మేరకు తాళాలు వేయబడిన కాన్ఫరెన్స్ హాలు మేయర్, కార్పొరేటర్లు ఎదుట సమావేశం నిర్వహించినట్లు ఫోటో, వీడియో సాక్ష్యాలు ఉన్నాయి. మీడియా, పోలీసుల సమక్షంలోనే ఎజెండా చదివి, చేతులెత్తి వారు తీర్మాణాలు చేశారు. మూడో అంతస్తులో కౌన్సిల్ హాలులో కూర్చొన్న కమిషనర్‌కు మినిట్ టు మినిట్ ఏం జరుగుతుందన్నది స్పష్టంగా తెలుసని కార్పొరేటర్లు చెబుతున్నారు. ఇరుక్కుంటాననే భయంతోనే తాము సమావేశం నిర్వహించిన తర్వాత కమిషనర్ ఆగమేఘాలపై మేయర్‌కు నోటీసు ఇస్తున్నట్లు డ్రామాలాడారని, మేయర్ ఛాంబర్‌కు నోటీసు అంటించారని చెబుతున్నారు. మేయర్‌కు నోటీసులిచ్చే అధికారం మీకుందా... అని మీడియా ప్రశ్నించడంతో తోకముడిచి నోటీసు కాదు వివరణ అంటూ మాట మార్చారని పేర్కొంటున్నారు.

ఎమ్మెల్యే మెప్పు కోసం..

కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి మెప్పు పొందేందుకు నియంతృత్వ ధోరణితో కౌన్సిల్ హాలులో మేయర్‌తో సమానంగా ఎక్స్ అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యేలకు కుర్చీలు వేసిన కమిషనర్ మనోజ్‌రెడ్డి...ఆ విషయం బయటకి పొక్కకుండా 19వ తేది అర్ధరాత్రి వరకూ కౌన్సిల్ హాలు తెరవలేదని, మేయర్ ఆదేశాలను లెక్కచేయలేదని తెలుస్తోంది.







కడప-నెల్లూరు ఏసీఏ అండర్-19 మల్టీ డే మ్యాచ్‌లు ప్రారంభం



74 పరుగులు చేసిన నెల్లూరు బ్యాట్స్‌మెన్ తోషిత్ యాదవ్



4 వికెట్లు తీసిన కడప జట్టు బౌలర్ చరణ్



108 పరుగులు చేసిన అనంతపురం బ్యాట్స్‌మెన్ రిహాన్




4 వికెట్లు తీసిన అనంతపురం బౌలర్ టీవీ సాయి ప్రతాప్ రెడ్డి

కడప వైఎస్సార్ సర్కిల్ : ఏసీఏ అండర్-19 మల్టీ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. తొలి రోజు సోమ వారం కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో కడప, నెల్లూరు జట్లు తలపడ్డాయి. ముందుగా టాస్ గెలిచిన కడప జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్ ప్రా రంభించిన నెల్లూరు జట్టు 69.3 ఓవర్లకు 232 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆ జట్టులోని తోషిత్ యాదవ్ 116 బంతుల్లో 74 పరుగులు, ఇకాషర్ 44 పరుగులు చేశారు. కడప జట్టులోని చరణ్ 4 వికెట్లు, నాగకుళ్లాయప్ప 2 వికెట్లు, ధీరజ్ కుమార్ రెడ్డి 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప జట్టు 18 ఓవర్లకు 3 వికెట్లు నష్టపోయి 129 పరుగులు చేసింది. ఆ జట్టులోని గురు విఘ్నేష్ 53 పరుగులు, రణధీర్ రెడ్డి 47 పరుగులు చేశారు. దీంతో తొలి రోజు ఆట ముగిసింది.

వైఎస్సార్‌ఆర్ ఏసీసీ స్టేడియంలో..

వైఎస్సార్‌ఆర్ స్టేడియంలో జరిగిన మరో మ్యాచ్‌లో అనంతపురం-చిత్తూరు జట్లు తలపడ్డాయి. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చిత్తూరు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 44 ఓవర్లకు 189 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆ జట్టులోని సాయి చరణ్ 55 పరుగులు, లోహిత్ లక్ష్మీ నారాయణ 33 పరుగులు చేశారు. అనంతపురం జట్టులోని టీవీ సాయి ప్రతాప్‌రెడ్డి అద్భుతంగా బౌలింగ్ చేసి 4 వికెట్లు తీశాడు. వరుణ్ సాయి నాయుడు 3 వికెట్లు తీశాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంతపురం జట్టు 39 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసింది. ఆ జట్టులోని రిహాన్ చక్కటి లైనప్‌తో బ్యాటింగ్ చేసి 103 బంతుల్లో 108 పరుగులు చేశాడు. హమీమ్ 38 పరుగులు చేశాడు. చిత్తూరు జట్టులోని సాయి చరణ్ 3 వికెట్లు, మంజునాథ్ 2 వికెట్లు తీశారు. దీంతో తొలి రోజు ఆట ముగిసింది.

ఉత్సాహంగా త్రోబాల్ పోటీలు



అండర్-17లో విన్నర్స్‌గా నిలిచిన హైదరాబాదు పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

కడప వైఎస్సార్ సర్కిల్ : కడప నగర శివార్లలోని ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ బీ-జోన్ , సీఐఎస్‌సీఈ ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ జోనల్ త్రోబాల్ టోర్నమెంట్ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ త్రోబాల్ క్రీడాకారుడు డి. రేవంత్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు, క్రమశిక్షణ, జట్టు సమన్వయం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా -అండర్-17 విభాగంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కడప , ద్వితీయ స్థానంలో శ్రీ వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ మదనపల్లి,

అండర్-14 విభాగంలో విజేతలుగా స్విస్ రిఫరల్ హాస్పిటల్ స్కూల్ పలమనేరు, రన్నరప్ లు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కడప, మూడవ స్థానం స్టెమ్ పబ్లిక్ స్కూల్, గుంటూరు నిలిచాయి. పాఠశాల ప్రిన్సిపాల్ అమిత్ సింగ్ ఈ పోటీల్లో విజయం సాధించిన జట్లను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తి, రహమతుల్లా, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నేపల్లిలోనే పాఠశాల కొనసాగించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

కడప సెవెన్‌రోడ్స్ : అట్లూరు మండలం చెన్నేపల్లె ప్రాథమిక పాఠశాలను అక్కడే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు, విద్యార్థులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఎస్.వెంకటాపురం పాఠశాలలోకి తరలించాలన్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. 1 నుంచి 5వ తరగతి వరకు చెన్నేపల్లెలోనే కొనసాగించాలన్నారు. అనంతరం జేసీ అదితిసింగ్‌కు వినతిపత్రం సమర్పించారు.

సగిలేరు పాఠశాలను తరలిస్తే ఆందోళన చేస్తాం



ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

కడప సెవెన్‌రోడ్స్ : బి.కోడూరు మండలం సగిలేరు గురుకుల పాఠశాలను బ్రహ్మంగారిమఠం లోని మహా గురుకుల పాఠశాలకు తరలిస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వివిధ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.వలరాజు, ఏఐఎస్‌బీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ సగిలేరు గురుకుల పాఠశాలను యథావిధిగా అక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. 1983లో ఏర్పడిన సగిలేరు గురుకుల పాఠశాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. అలాంటి పాఠశాలను బి.మఠంలోని తోట్లపల్లె వద్ద ఉన్న మహా గురుకులంలో విలీనం చేయాలని భావించడం తగదన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ నిర్ణయాలను మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏపీపీఏ నాయకుడు భాస్కర్, ఏఐఎస్‌బీ రాయలసీమ కన్వీనర్ రాజేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

కడప సెవెన్‌రోడ్స్ : ప్రజలు సమర్పించే ఫిర్యాదులను పరిశీలించి వాటిని సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభా భవనంలో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో ఆమె అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులకు పంపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీఆర్వో వెంకటపతి, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక పరిపుష్టి

జిల్లాలో ప్రతి కుటుంబానికి ఆర్థిక పరిపుష్టి చేకూర్చే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. సంతృప్తికరమైన ఆర్థిక పరిపుష్టిపై మూడు నెలలపాటు జిల్లాలో క్యాంపెయిన్ నిర్వహిస్తారన్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, బ్యాంకింగ్ రంగం ప్రచురించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ సభా భవనంలో జేసీ ఆవిష్కరించారు.

మహిళా పోలీసు కౌన్సెలింగ్‌లో నిబంధనలకు పాతర

కడప సెవెన్‌రోడ్స్ : సచివాలయాల్లో పనిచేసే మహిళా సంరక్షణ కార్యదర్శుల బదిలీల కౌన్సెలింగ్‌లో ఉన్నతాధికారులు నిబంధనలకు పాతర వేశారని పలువురు మహిళా పోలీసులు సోమవారం జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏపీ విలేజ్ అండ్ వార్డు సెక్రటేరియేట్ మహిళా పోలీసు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఉమాదేవి, కార్యదర్శి కె.సత్యకుమారి, దీప్తి మాధురిలు మాట్లాడుతూ ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో 646 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియ పారదర్శకంగా లేదన్నారు. నిబంధనలు పాటించకుండా కేవలం స్పౌజ్‌కే ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా జీఓ నెంబరు 6ను ఉల్లంఘించారని ఆరోపించారు. మెడికల్, పీహెచ్ వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వలేదని తెలిపారు. కౌన్సెలింగ్ జాబితా కూడా ముందుగా నోటీసు బోర్డులో ప్రదర్శించలేదని చెప్పారు. ఒకే స్టేషన్‌లో పనిచేస్తున్న వారు, వేరే మండలాల నుంచి కూడా పనిచేస్తున్న వారు కడప యూఎల్‌బీలో పోస్టింగ్ తీసుకున్నారని వివరించారు. ఇందువల్ల మెరిట్ జాబితాలో ఉన్న వారికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కౌన్సెలింగ్ సమయంలో అన్ని సచివాలయాల పేర్లు చూపించలేదన్నారు. స్పౌజ్ కేటగిరీ కింద 14,215 ర్యాంకు వచ్చిన వారికి కూడా మొదటి ప్రాధాన్యత ఇవ్వడం ఏ మేరకు న్యాయమంటూ ప్రశ్నించారు. కౌన్సెలింగ్ రద్దు చేసి పారదర్శకంగా రీ కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.





సాక్షి క్లాసిఫైడ్స్

SERIVCES

PERSONAL CARE

CHANGE OF NAME

- I, PAPPURU BEBEE (OLD NAME) R/O D.NO: 5/96, KOTA STREET, JAMMALAMADUGU (TO & MA), YSR KADAPA (DI), AP. I HAVE CHANGED MY NAME AS PAPPUR BEEBI (NEW NAME)
- I PAPPURU SHAHEEN (OLD NAME) R/O D.NO: 5/96, KOTA STREET, JAMMALAMADUGU (TO & MA), YSR KADAPA (DI), AP. I HAVE CHANGED MY NAME AS PAPPUR SHAHIN (NEW NAME)
- I PAPPURU HAJIVALLI (OLD NAME) R/O D.NO: 5/96, KOTA STREET, JAMMALAMADUGU (TO & MA), YSR KADAPA (DI), AP. I HAVE CHANGED MY NAME AS PAPPUR HAJI VALLI (NEW NAME)
- I PAPPURU SHAKHEER BASHA (OLD NAME) R/O D.NO: 5/96, KOTA STREET, JAMMALAMADUGU (TO & MA), YSR KADAPA (DI), AP. I HAVE CHANGED MY NAME AS PAPPUR SHAKEER BASHA (NEW NAME)

WANTED

- కడప మరియు చిత్తూరు జిల్లాలో Medical Equipments సేల్స్ చేయుటకు సేల్స్ పర్సన్ కావలెను. Salary: 20-25K+TA.DA. వివరాలకు సంప్రదించండి: 88288 75684.
- ప్రముఖ MNC కంపెనీలో వర్క్ చేయుటకు అనుభవం కలిగిన యువతీ యువకులు కావలెను. అర్హత: డిగ్రీ, జీతం: 20 వేల వరకు. 99084 29239
- కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ:15 వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.8317512135
- కామర్స్, సివిక్స్, తెలుగు లెక్చరర్లు, గణితం టీచర్, వార్డెన్, ఆయా, వంటమనిషి, వాచ్‌మెన్‌లు కావలెను. విద్యార్హతగలవారు 9966006758

గమనిక

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి 9705907418 9705944423 9010223797 9010072409

భూ ఆక్రమణకు అడ్డుకట్ట వేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న గజ్జల జయలక్షుమ్మ

కడప రూరల్ : భూ ఆక్రమణకు అడ్డుకట్ట వేసి తమకు న్యాయం చేయాలని కడప నగరం బాలాజీ నగర్‌కు చెందిన గజ్జల జయలక్షుమ్మ కోరారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆమె మాట్లాడుతూ తన భర్త వెంకట సుబ్బారెడ్డి 16 ఏళ్ల క్రితం సీకేదిన్నె మండలం బుగ్గలేటిపల్లె పరిధిలో ఇదే మండలం లింగారెడ్డిపల్లెకు చెందిన ఈశ్వర్‌రెడ్డి నుంచి 77 సెంట్ల భూమి కొనుగోలు చేశామన్నారు. కరోనా సమయంలో మల్లికార్జునరెడ్డి అనే వ్యక్తి బతుకుదెరువు కోసం మా దగ్గరి నుంచి భూమిని గుత్తకు తీసుకున్నారన్నారు. మల్లికార్జునరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి బంధువులని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో భూములకు ధరలు పెరగడంతో వారు ఆ భూమి మాది...మీ భూమి వెనుకవైపున ఉందని బెదిరించడం ప్రారంభించారని ఆరోపించారు. స్థానిక తహసీల్దార్‌కు, చింతకొమ్మదిన్నె పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. తహసీల్దార్, పోలీసులు కూడా భూమి రికార్డులు పరిశీలించి తమకు న్యాయం చేశారన్నారు. అయితే తమ భూమిని ఆక్రమించిన వారు పెద్ద మనుషులతో పంచాయతీ పెట్టి రూ. 50 లక్షలు ఇస్తే ఇబ్బందులు పెట్టబోమని అంటున్నారని.. తాము ఒప్పుకోకపోవడంతో వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. వారు అధికార పార్టీ అండచూసుకుని తమపై దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని, న్యాయం చేయాలని వేడుకున్నారు. కార్యక్రమంలో భర్త వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అక్రమ కేసులకు తెరలేపడం తగదు

కడప కార్పొరేషన్: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన ప్రభంజనాన్ని అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం అక్రమ కేసులకు తెరలేపిందని వైఎస్సార్ సీపీ నేత, ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మెన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింగయ్య మృతిపై అక్రమ కేసు పెట్టడం సరికాదన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం



గజమాలతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

కడప కార్పొరేషన్: గత ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య ఆధ్వర్యంలో ఆ కమిటీ సభ్యులంతా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరుగా పరిచయం చేసుకొని తమకు పదవులు రావడానికి కృషి చేసిందుకు గజమాల వేసి ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

పూల వీరయ్య సేవలు అభినందనీయం

కడప కార్పొరేషన్: పూల వీరయ్య సేవలు అభినందనీయమని ఇరిగేషన్ ఎస్ఈలు వెంకట రామయ్య, ఎల్. మధు సూధన్ రెడ్డిలు అన్నారు. సోమవారం మామిళ్ళపల్లె లోని తెలుగు గంగ కార్యాలయం ఫంక్షన్ హాలులో వీరయ్య విరమణ సభ జరిగింది. అనంతరం వీరయ్య, భాగ్యమ్మ దంపతులను సన్మానించారు.

ఘర్షణ కేసులో ఇద్దరికి రెండేళ్లు జైలు

కడప అర్బన్ : ఘర్షణ కేసులో ఇద్దరికి రెండేళ్ల జైలు శిక్ష విధించారు. కడప చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిద్దయ్య అతని తమ్ముడు షబ్బీర్‌లకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 1500 జరిమానా విధించారు. కడప సింహపురి కాలనీలో నివాసం వున్న పావని , రంగనాథ్ దంపతులకు సిద్దయ్య, షబ్బీర్‌లకు ఇంటి స్థలం విషయంలో ఘర్షణ తలెత్తింది. 2022 మే 26న సిద్దయ్య, షబ్బీర్ ఇద్దరూ ఆ దంపతులపై దాడి చేశారు. అప్పట్లో పోలీసులు కేసు నమోదు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో ఆ ఇద్దరికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ రెండవ అదనపు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు.



కాలువ ఆక్రమించిన బాలాజీ డెవలపర్స్‌పై చర్యలు తీసుకోవాలి

కడప కార్పొరేషన్: కడప నగరం రామాంజనేయ పురంలో 424/4సి, 425 సర్వే నంబర్లలో ఉన్న వరద కాలువను పూడ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన బాలాజీ డెవలపర్స్ యాజమాన్యం మీద కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం కడప నగర కార్యదర్శి ఎ. రామమోహన్, ఏఐసీసీ కో ఆర్డినేటర్ ఎస్ఏ సత్తార్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సగిలి గురప్ప డిమాండ్ చేశారు. సోమవారం వారు రామాంజనేయ పురంలో బాలాజీ డెవలపర్స్ యాజమాన్యం ఆక్రమించిన కాల్వ స్థలాన్ని, వంకను ఆర్పీపీ నగర కార్యదర్శి మగ్బుల్, ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఆర్ఎంపిఐ నాయకులు రమణయ్య, పీ డి ఎస్ యూ నాయకులు అంకన్న , ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ రాజా, బాబు, సుబ్బారావు, వెంకట సుబ్బయ్య, నాగరాజు, పి ఎస్ యు నాయకులు నాగరాజులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలాజీ డెవలపర్స్‌కు కార్పొరేషన్ అధికారులు ఏ రకంగా అనుమతులు మంజూరు చేశారని వారు ప్రశ్నించారు. కాలువకు ఇరువైపులా బఫర్ జోన్ కింద 10 అడుగుల స్థలం వదలాల్సి ఉందని, కాలువ 15 అడుగులు ఉండాలని, ఇవేవీ నిబంధనలు పాటించకుండా అధికారులు అనుమతులు మంజూరు చేయడం దుర్మార్గమన్నారు. అధికారులు కూల్చిన గోడనే మళ్లీ కట్టారంటే బాలాజీ డెవలపర్స్ యాజమాన్యం ఎంత బరి తెగించిందో అర్థం చేసుకోవచ్చన్నారు. దీనికి అధికార పార్టీ నేతలు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కాలువను మూసి వేయడం వల్ల వర్షాకాలంలో సెంట్రల్ జైలు, మహిళా పాలిటెక్నిక్, ఆర్సీఎం చర్చి, పోలీస్ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఇండ్లలోకి నీరు చేరుతుందన్నారు. ఒక వైపు కాలువను పూడ్చి, మరో వైపు స్మశాన వాటికకు వెళ్ళే దారిలో 5 ఎకరాల ప్రభుత్వ స్థలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే రెవెన్యూ అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నారు. కాలువ ఆక్రమణ, ప్రభుత్వ స్థలాల కబ్జాలో రెవెన్యూ అధికారులు భాగస్వాములుగా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. కాలువను పునరుద్ధరించి నీటి ప్రవాహం కిందికి వెళ్లేలా చూడాలని, కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దస్తగిరిరెడ్డి, కామనూరు శ్రీనివాసులురెడ్డి, చంద్రారెడ్డి, నరసింహ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



బాలాజీ డెవలపర్స్ మూసివేసిన కాలువను పరిశీలిస్తున్న అఖిలపక్ష నాయకులు



కనిపించే దేవుడు వైద్యుడు

– నేడు వైద్యుల దినోత్సవం

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఆరోగ్యమే మహాభాగ్యమంటారు. మనిషికి ఎంత సంపద ఉన్నా దాన్ని అనుభవించే ఆరోగ్యం లేకపోతే అదంతా వృథాయే. అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాద స్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యునికే ఉంది. సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్యం. ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారు. సాక్షాత్తు దేవుడులాంటివాడివంటూ హృదయ పూర్వకంగా నమస్కారం చేస్తారు. అందుకే ఆయనను ×వైద్యో నారాయణో హరి॰ అంటూ గౌరవిస్తారు. భారతరత్న డాక్టర్ బీసీ రాయ్ వైద్య రంగం అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన వైద్య కల్పనకు విశేషమైన కృషి చేశారు. ఆయన సంస్మరణార్ధం ప్రతి ఏటా ప్రభుత్వం జూలై 1వ తేదీన నేషనల్ డాక్టర్స్ డేను నిర్వహిస్తోంది. వైద్యులు ఆ మహనీయుని స్ఫూర్తితో వైద్య రంగంలో రాణిస్తున్నారు. వైద్యులకు సంబంధించి వైఎస్సార్ కడప జిల్లాలో కొన్ని విశేషాలు ఉన్నాయి. రాష్ట్రంలో వేరెక్కడా లేని విధంగా ఒక వీధివీధే డాక్టర్లతో నిండి ఉంది. దాదాపు వంద మీటర్ల పొడవునా ఇరువైపులా ఆ వీధంతా డాక్టర్లు, వైద్యశాలలు, ల్యాబొరేటరీలు, మందుల దుకాణాలు ఉన్నాయి. దాన్ని క్రిస్టియన్‌లేన్‌గా వ్యవహరిస్తున్నా నిజానికి దాన్ని డాక్టర్స్ వీధి అనాల్సి ఉంది. రేయింబవళ్లు ఈ వీధిలో రోగులను తరలించే అంబులెన్స్‌లు కనిపిస్తూనే ఉంటాయి. రోగులకు విశేష సేవలు అందిస్తున్న వైద్యులకు వైద్యుల దినోత్సవ సందర్భంగా పలువురు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

వ్యక్తిత్వం మనిషి జీవితాన్ని పరిమళింపజేస్తుంది



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప సెవెన్‌రోడ్స్ : మంచి వ్యక్తిత్వం, విధి నిర్వహణలో మచ్చలేని సేవలు, ఉద్యోగి జీవితాన్ని పరిమళింపజేస్తాయని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. జీఎస్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ జి.శ్రీనివాసులు, తెలుగుగంగ ప్రాజెక్టు డివిజన్-1 డిప్యూటీ కలెక్టర్ పుల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం శ్రీనివాసులు, పుల్లయ్య, సుబ్బారెడ్డిలను ఘనంగా సత్కరించారు.































IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE COURT, KADAPA
I.P.No. 36/2025

Sunkara Chandra, son of Sunkara Subbarayudu, age 40 years, Hindu, residing at Door No.7/814-2, M.J.Kunta, Kadapa City, YSR Kadapa District.

---Petitioner/Debtor

Vs.

1) Kanta Gurraiah, son of Seshaiah, Hindu, aged about 55 years, resident of Jangampalli (V), Mydukur Mandal, YSR Kadapa District. Cell No.7981519545.
2) Nanubala Venkata Subbaiah, son of Sunkara Subbarayudu, Hindu, aged about 50 years, R/o of Jangampalli (V), Mydukur (M), YSR Kadapa District. Cell No.9963626007.
3) Nanubala Pedda Venkata Subbaiah, son of N.Naganna, Hindu, aged about 55 years, R/o of Jangampalli (V), Mydukur (M), YSR Kadapa District. Cell No.7674808285.
4) Nanubala Ramaiah, son of Sunkara Subbarayudu, Hindu aged about 54 years, R/o of Lekkalavaripalli Road, Vanipenta(V)and (M), YSR Kadapa District. Cell No.9703171047.
5) Lekkala Narayana Reddy, son of Annapu Reddy, Hindu, aged about 50 years, R/o of Gangireddypalle (V), Bhrahmamgarimattam (M), YSR Kadapa District. Cell No.9440185722.
6) Sunkara Nageswara Rao, son of S.Nagulu, Hindu, aged about 45 years, resident of Utchalavaram Village, Mydukur Mandal, YSR Kadapa District. Cell No.9866300359.
7) Bhadra, son of Not Known, Hindu, aged about 45 years, resident of Vodde Colony, Vanipenta Village and Mandal, YSR Kadapa District. Cell No.9177930630.
8) Veparala Siva Kumar, son of Not Known, Hindu, aged about 33 years resident of Kesalingayapalli Village, Mydukur Mandal, YSR Kadapa District. Cell No.7093962492.
9) Annapureddy Muni Reddy, son of Annapureddy Govind Reddy, Hindu, aged about 52 years, resident of Vinayaka Nagar, Badvel Road, Mydukur Town and Mandal, YSR Kadapa District Cell No.8919356422.
10) Polu Anki Reddy, son of Not Known., Hindu, aged about 40 years, Cement Shop, R/o of Brahmamgari Mattam (V) and (M), YSR Kadapa District. Cell No.9440646892.
11) Kusti Venkata Subbaiah, son of K.Addala Pedda Venkata Subbaiah, Hindu, aged about 36 years, resident of Gollapalli (V), Mydukur (M), YSR Kadapa (Dt). Cell 9986880714.
12) B.P.Sankar, son of Not Known, Hindu, aged about 50 years, resident of Bandivaripalli Village, Mydukur Mandal, YSR Kadapa District. Cell.No.9985013531.
13) Growero Technologies Pvt. Ltd., C/o Gopala Krishna Agencies, represented by his dealer Sri Harsha Traders, Door No.7/144, Badvel Road, B.Mattam Village and Mandal, YSR Kadapa District. Cell No.8328595975.
14) SR Crop Sciences represented by his dealer Sri Harsha Traders, Door No.7/144, Somireddipalli (V), Brahmamgari (M), YSR Kadapa District. Cell No.8328595975.
15) Vruthina Agrotec LLP, represented by his dealer Sri Harsha Traders, Door No.7/144, Somireddipalli, Brahmamgari (M), YSR Kadapa District. Cell No.8328595975.
16) Avento Agro Chemicals, Hyderabad, represented by his dealer Sri Harsha Traders, Door No.7/144, Somireddipalli, Brahmamgari (M), YSR Kadapa District. Cell No.8328595975.
17) AGH Fertilizer Innovations Pvt. Ltd, represented by his dealer Sri Harsha Traders, Door No.7/144, Somireddipalli, Brahmamgari (M), YSR Kadapa District. Cell No.8328595975.
18) Veroleaf Organics, Hyderabd0, represented by his dealer Sri Harsha Traders, Door No.7/144, Somireddipalli, Brahmamgari Mattam, YSR Kadapa District. Cell No.8328595975.
19) PR Agro Chemicals Pvt. Ltd. represented by his dealer Sri Harsha Traders, Door No.7/144, Somireddipalli, Brahmamgari Mattam, YSR Kadapa District. Cell No.8328595975.
20) Viswa Mithra Bio Agro Pvt. Ltd. Guntur, represented by his dealer Sri Harsha Traders, Door No.7/144, Somireddipalli, Brahmamgari (M), YSR KadapaDistrict. Cell No.8328595975.
21) Seeralaan Agri Tech Pvt. Ltd., Hyderabad, represented by his dealer Sri Harsha Traders, Door No.7/144, Somireddipalli, Brahmamgari (M), YSR KadapaDistrict. Cell No.832 8595975.
22) Lokmangal Bio Tech Pvt. Ltd., Solapur, represented by his dealer Sree Sai Deepak Pesticides, Door No.1-118-2, Main Road, Inagalburu, Thondur Mandal, YSR Kadapa District. Cell No.8501007773.
23) Sri Gowri Sankar Pesticides, Jammalamadugu, Door No.21/888-1, Tadipatri Road, Jammalamadugu Town and Mandal, YSR Kadapa District, represented by his dealer Sri Harsha Dealers, B.Mattam. Cell No.9812098680.

.... Respondents/Creditors

Notice

Whereas the petitioner filed the insolvency petition before the Hon'ble Additional Senior Civil Judge, Kadapa and the same is posted for your appearance on **23-07-2025**, you're hereby directed to appear before the Hon'ble court on **23-07-2025 at 10:30 A.M** in person or through your counsel, otherwise the petition may be decided in your absence.

BY ORDER OF THE COURT

N. CHINNAIAH, Advocate For the Petitioner